జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 19 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి




2లో...



### విన్నపాలపై ప్రభుత్వానికి
# పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

**ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్**

**షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం కరీంనగర్లో బహిరంగ విచారణ**

**షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 128 దరఖాస్తుల స్వీకరణ**

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)*

ఎస్సీ కులాల ఉపవర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 128 వినతులు, అభ్యర్థనలు

మిగతా 2లో...

## రూ. 224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి

**కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ వినతి**

**సానుకూలంగా స్పందించిన గడ్కరీ**

**మానేరుపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరిన బండి**



*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ సిఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచారు. ప్రధానంగా కేశవపట్నం నుండి

మిగతా 2లో...

# ముత్తారంలో నిషేధిత గంజాయి మొక్కల పట్టివేత

**నిషేధిత గంజాయిని అమ్మిన కొన్న రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవు.. ఎస్సై జి. నరేష్**






2లో...

## పోషకాహార లోపం లేని జిల్లాగా మార్చాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోషణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ పోషణ లోపం లేని జిల్లాగా మార్చాలని ఆదేశించారు. జిల్లాలో తీవ్ర లోప పోషణతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని వైద్య శాఖ సహకారంతో ఎన్.ఆర్.సి కి పంపించాలన్నారు. ఎన్.ఆర్.సి లో ప్రత్యేక




ఆహారం, చికిత్స ద్వారా పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా పోషణ వాటిక ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించాలన్నారు. మునగ, కరివేప, నిమ్మ వంటివి ఆహారంలో భాగంగా తీసుకోవాలని చెప్పారు. దీని వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఐరన్ పంటి పోషకాలు అందుతాయని అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనాలని సూచించారు. పోషకాహారం పట్ల గ్రామాల్లో వార్డుల్లో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, వైద్య అధికారి వెంకటరమణ, డిఈఓ జనర్దన్ రావు, డీపీవో రవీందర్, సీడీపీఓలు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్తారంలో నిషేధిత గంజాయి మొక్కల పట్టివేత..

*ముత్తారం డిసెంబర్, 18 (ప్రజాజ్యోతి )*

మండల కేంద్రంలో నిషేధిత గంజాయిని సాగు చేస్తున్నాడని ముత్తారం ఎస్సై జి నరేష్ కు నమ్మదగిన సమాచారం రాగా అట్టి విషయాన్ని పై అధికారులకు తెలిపి తన యొక్క సిబ్బంది మరియు ముత్తారం అగ్రికల్చర్ ఆఫీసర్ తో అక్కడికి వెళ్లి చూడగా అక్కడ రేపాల గట్టయ్య తండ్రి మల్లయ్య, కులం వడ్డెర, ముత్తారం అనునతడు తన యొక్క ఇంటి ఆవరణలో 12 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నారని విచారణలో తేలినట్లు 12 గంజాయి మొక్కల విలువ రూపాయలు 1,20,000 ఉంటుందని నిర్ధారించారు రేపాల గట్టయ్యను,12 గంజాయి మొక్కలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి మంథని సీఐ బి. రాజు దర్యాప్తు ప్రారంభించి నేరస్తుని అరెస్టు చేసి బుధవారం రోజు మంథని కోర్టులో హాజరు పరిచినట్లు వారు తెలిపారు మండలంలో ఎవరైనా నిషేధిత గంజాయిని అమ్మిన, కొన్న, ఉపయోగించిన, పండించిన మరియు తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి, నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, అశోక్, విజయ్ పాల్గొన్నారు..

# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి...)



అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్ధనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల పెద్దపల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగులేశ్వరరావు, ఆర్డీఓ కే మహేశ్వర్, జగిత్యాల డిఎస్సిడివో రాజకుమార్, సిరిసిల్ల డీఎస్సీడీవో విజయలక్ష్మి, ఎస్ డబ్ల్యూ ఓ లు తిరుపతి, విజయపాల్ రెడ్డి, పలువురు అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మల్కాపూర్ లో ఎస్సీ కాలనీ సందర్శన

కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.

# రూ. 224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు. అట్లాగే చొప్పదండి మండలం అర్నకొండ నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావూపేట ఖాజీపూర్ ( కి.మీ2/0–2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకుగాను రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి )*



బాల్య వివాహ్ ముక్త్ భారత్ అవగాహన ముగింపు కార్యక్రమం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే కుటుంబ సభ్యులపై, వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఈ సంవత్సరం అధికారులు నిలిపివేసిన 15 బాల్య వివాహాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. 'బాల్య వివాహ రహిత భారత దేశం' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. స్వచ్ఛంథ సంస్థలు, అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమన్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని అభిప్రాయపడ్డారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఇదివరకే ఉన్న విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి)లను బలోపేతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ కమ్యూనిటీల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ చట్ట ప్రకారం తీసుకునే చర్యలను గురించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, డిసిపిఓ పర్వీన్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఆర్డీవోలు ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# నవోదయ కేజీబీవీ స్కూళ్లకు స్థలం కేటాయించాలని అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:*

జగిత్యాల అర్ డి వో కార్యాలయంలో జగిత్యాల కు ప్రభుత్వం ద్వారా మంజూరవుతున్న నవోదయ స్కూల్, కేజీబీవి కోసం జగిత్యాల రూరల్ మండలం లో, మహిళ శక్తి భవనానికి జగిత్యాల పట్టణం లో అవసరమైన స్థలం కేటాయించడం గురించి అధికారులతో చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మదుసుదన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకాలు -కలెక్టర్ బి.సత్యప్రసాద్



*జగిత్యాల క్రైమ్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:*

సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను, వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.హన్మంతరెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఎం.డి.జబ్బార్, ఎం.డి.ఇక్బాల్, దిండిగాల విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కల సాకారం..

*జగిత్యాల బ్యూరో డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:*

జగిత్యాల నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో జగిత్యాల పట్టణ 36వ వార్డు కి చెందిన చేట్పల్లి కిషన్ విమల దంపతుల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దశాబ్దన్నర క్రితం అర్బన్ హౌసింగ్ కాలని ఏర్పాటు చేయటం జరిగింది . గత ప్రభుత్వం లో 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో డబల్ బెడ్ రూం ఇండ్ల పాత బకాయిలు, మౌలిక సదుపాయాలు డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంక్ , కరెంటు, నీటి వసతుల కోసం దాదాపు 66 కొట్ల నిదులు మంజూరు చేయటం జరిగింది. గతం ప్రభుత్వం లో కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లను ఏ నియోజకవర్గం లో కూడా నిర్మించలేదు...జగిత్యాల లో మాత్రమే 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ప్రజల డబ్బు ప్రజల అవసరాలు, అభివృద్ధికి కేటాయించడం ప్రజా ప్రతినిదులు భాధ్యత.. అతి త్వరలోనే డబల్



బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేసి, లబ్ధిదారుల అందరికీ అందించే విధంగా ప్రయత్నం చేస్తా అని అన్నారు ఎమ్మెల్యే. ఆహ్వానించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి , AE శరన్, నాయకులు ప్రబాత్ సింగ్ ఠాగూర్ , శ్రీరామ్ బిక్షపతి , పోతూనుక మహేష్, రంగు మహేష్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం లో ఘనంగా మహా పడి పూజ

*చొప్పదండి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):*



చొప్పదండి పట్టణానికి చెందిన కత్తి రమేష్ గౌడ్ మహాపడిపూజ కార్యక్రమం, శ్రీ వెంకటేశ్వర మణికంఠ అయ్యప్ప దేవాలయం నందు అర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో కత్తి సాయి చరణ్ కన్నె స్వామి చేత దివ్య పదునేట్టంబడి మహా పడిపూజ కార్యక్రమం, అభిషేకాలు, పేటతుళ్ళి ఆటలు, భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్లభాస్కర్,మునిసిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, దండె రవిందర్, పుసాల భూమేష్, భజన కళాకారులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లిస్తేనే నేషనల్ హైవే రోడ్డు పనులు మొదలుపెట్టాలి...

## పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించినాకే హైవే రోడ్డు పనులు మొదలు పెట్టాలి..

*ముత్తారం డిసెంబర్,18 (ప్రజాజ్యోతి)*



నేషనల్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాకే భూముల్లో అభివృద్ధి పనులు చేయాలని మండల రైతులు ఆరోపించారు. మంగళవారం తహసిల్దారు సుమన్ తన సిబ్బందితో జెసిబి లతో నేషనల్ హైవే భూముల్లో హద్దులు ఏర్పాటు చేయడానికి వచ్చిన అధికారులను గమనించిన రైతులు పరిహారం చెల్లించాకే హద్దులు ఏర్పాటు చేయాలని అడ్డుకున్నారు. మొత్తం నష్టపరిహారం అందించినతర్వాత నేషనల్ రోడ్డు వెయ్యాలని ఇప్పటివరకు రైతులకు సరైన నష్టపరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని లక్కారం, కాజిపల్లి, సర్వారం, మైదబండ పోతారం, కేశనపల్లి, ముత్తారం రైతులు వాహనాలను అడ్డుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ అందజేత




*కరీంనగర్ టౌన్, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి,*

బుధవారం కరీంనగర్ పట్టణంలో రాంనగర్ చెందిన ఓ నిరుపేద మహిళకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ను అందజేశారు,ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ చకిలం స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ రమ్య అనే మహిళ తన భర్త లేక ఇద్దరు పిల్లలతో జీవిస్తు కుటుంబాన్ని పోషించుకునే స్తోమత లేదని తెలిసి జీవనోపాధికై కుట్టుమిషన్ అందజేసినట్లు తెలిపారు,ఈ కుట్టు మిషన్ రాచకొండ క్రిషిక,మౌనిక,కార్తీక్ ఆర్థిక సహకారంతో ఇవ్వడం జరిగిందన్నారు.మా ఫౌండేషన్ ద్వారా ఇలా నిరుపేద మహిళలకు, పేదలకు, ఉపాధి కల్పించడానికి వారి కుటుంబాన్ని పోషించడానికి ఎల్లప్పుడు మా సంస్థ ముందు ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# పర్లపల్లి నాగరాజును అభినందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



*జమ్మికుంట, డిసెంబర్18, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజు ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువకుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కు సూచించారు. పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తర్వాత మొట్ట మొదటిసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని కలిసి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు..కచ్చితంగా యువకుల సమస్యలపై దృష్టిసారించి వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషిచేస్తానని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్,చెంచల మణిదీప్, ఆకునూరి అజిత్,అన్వేష్ పాల్గొన్నారు.

# ప్రమాదా నియంత్రణ కోసం కౌన్సిలింగ్ నిర్వహించినఏఎస్ఐ హనుమంతరావు

*సుల్తానాబాద్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):*



లారీ పైన కూర్చుని ప్రయాణిస్తున్న కూలీలను పసిగట్టిన ఏఎస్ఐ హనుమంతరావు వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. విధి నిర్వహణలో మండలంలోని గర్రెపల్లి రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఏఎస్ఐ హనుమంతరావు ఉన్క లోడుతో వస్తున్న లారీని గమనించగా ఇతర రాష్ట్ర పోలీసులు లారీ పైన కూర్చుండి ప్రయాణిస్తుండగా, వెంటనే వారిని కిందికి దించి ప్రమాదకరమైన ప్రయాణం ప్రాణాల మీదికి వస్తుందని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇక మీదట లారీపై న కూర్చుండి ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని, పైన ఉన్నటువంటి కరెంటు వైర్లకు తాకితే ప్రాణానికే ప్రమాదమని కౌన్సిలింగ్లో తెలిపారు. ఏఎస్ఐ హనుమంతరావు లారీని గమనించడంతో కూలీలకు ప్రాణహాని తప్పిందని పలువురు ప్రశంసించారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపుల ప్రకటన పట్ల హర్షం

*కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)*



ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను త్వరలో దశలవారీగా చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించడంతో పట్ల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది, సైకాలజిస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈబీసీ, మైనార్టీలకు సంబంధించిన స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ , మెస్ చార్జీలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉన్నప్పటికీ గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై మేనేజ్మెంట్ కమిటీలు, విద్యార్థి సంఘ నాయకులు ఎన్నోసార్లు ఉద్యమాలు చేసినా, ప్రభుత్వానికి మొర పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించ లేదన్నారు. ఎట్టకేలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించడంతో విద్యార్థులకు ఊరట కలిగిందన్నారు.విద్యాసంస్థల మేనేజ్మెంట్లు విద్యార్థులను ఫీజుల కోసం వేధించడం, హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులను వేధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఈ సందర్భంగా ఓం ప్రసాద్ గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ధనార్జనేధ్యేయంగా విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి, విద్యార్థులను ఆదుకోవాలని, విద్యా శాఖకు మంత్రిని నియమించి, రాష్ట్ర బడ్జెట్ లో విద్యా శాఖకు 40 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని ఓం ప్రసాద్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

*చొప్పదండి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):*



ఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థి కే. అక్షయ్ జావలింత్రోలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోదరాజు, ఇనాక్, బాల సుందర్రావు ,విక్రమ్ తదితరులు అభినందించారు.

# సిద్ధార్థ ను ఆదర్శంగా తీసుకోవాలి



*చొప్పదండి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):*

ఎన్డీఏ లో ఎయిర్ ఫోర్స్ కు ఎంపికైన విద్యార్థి సిద్ధార్థ ను ఆదర్శంగా తీసుకోవాలని రుక్మాపూర్ సైనిక్ పాఠశాల డైరెక్టర్ కల్నల్ కెసిరావు అన్నారు. సిద్ధార్థను, తల్లిదండ్రులు రామడుగు మల్లయ్య, జమున లను శాలువాలతో సత్కరించి అభినందించారు. సిద్ధార్థ మాట్లాడుతూ నేను కష్టపడి చదివిన దానికి తోడు గురువుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. ప్రిన్సిపాల్ జి కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ భూత్కూరు శంకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి బీరువా బహూకరణ



చొప్పదండి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):

చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామ్ నగర్ అంగన్వాడి కేంద్రానికి తొడుపునూరి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం బీరువా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, ప్రోగ్రాం చైర్మన్ కొల్లూరి జితేందర్, కొల్లూరు ఆనందం, వల్లాల కృష్ణహరి, చింతల రవి, పెద్ది లక్ష్మీకాంతం, నలుమాచు సుధాకర్, వల్లాల జగన్, మాడూరి శ్రీనివాస్, దూస రాము, గొల్లపల్లి నరేష్, బొల్లం సాంబమూర్తి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

## చదరంగ పోటీల్లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్ రూరల్, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి,

జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలలో కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ విద్యార్థులు ప్రతిభ చాటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు, ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి అశ్విత్ వర్మ, వర్షిత్ విద్యార్థులను, చెస్ కోచ్ అనూప్ ను అభినందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులకు ర్యాంకింగ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు, చదరంగంలో ఎత్తుకు పై ఎత్తు వేసే ఆలోచన శక్తి పెంపొందుతుందని విద్యార్థులు చదరంగంపై దృష్టి సాధించాలన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

## నిబంధనలు పాటించని సినిమా థియేటర్లపై, మల్టీప్లెక్స్ ల పై చర్యలు తీసుకోవాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)



కరీంనగర్ నగరంలో ఉన్న చాలా థియేటర్లు, మల్టీప్లెక్స్లు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వీటిపై ప్రభుత్వం కొరడా రులించి చర్యలు తీసుకోవాలని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్నటువంటి చాలా థియేటర్లలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని పార్కింగ్ స్థలాలు లేవని, కొత్త సినిమా వస్తే వారికి ఇష్టం వచ్చినట్టు రేటు పెంచుతూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహ్లాదం కోసం వచ్చే ప్రజల దగ్గర క్యాంటీన్లో తినుబండారాలపై అధిక ధరలు వసూలు చేస్తూ అడ్డగోలు రూపాయలు తీసుకుంటూ దోపిడి చేస్తున్నారన్నారు. ఒక కుటుంబం కలిసి వినోదం కోసం సినిమా చూద్దామని వెళ్తే జేబుకు చిల్లులు పడే పరిస్థితి నెలకొందన్నారు. థియేటర్లు, మల్టీప్లెక్స్ లు వారికి నచ్చినట్టు వ్యవహరిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని వెంటనే వీటన్నింటిపై ప్రభుత్వం, కలెక్టర్ తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో యువత చే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆశీర్వదించి అవకాశం ఇస్తే శాసన మండలిలో పట్టభద్రుల గొంతుక వినిపిస్తా

### మొదటి ప్రాధాన్యత 1 ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి

### భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ.ఆర్.ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో, భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహా రావు దివ్యాశీస్సులతో, ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే శాసన మండలిలో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ.ఆర్.ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు స్పష్టం చేశారు. కరీంనగర్ పట్టణంలో శ్రీచైతన్య పాఠశాలలో అది, సోమవారం రోజున గ్రూప్ –2 పరీక్షలు రాశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి భారీ



మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేస్తామని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా శాసన మండలి మారిందని, యువత రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. పార్టీలకు అతీతంగా తనను కుటుంబ సభ్యుడిగా మాత్రమే చూడాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించి చట్టసభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు తాసిల్దార్ ముందు బైండోవర్



సుల్తానాబాద్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):

గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కె ఎస్ ఎస్ ఎస్ రాజు, లు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మల్యాల గ్రామానికి చెందిన బొల్లి సమ్మమ్మ గత నెలలో గుడుంబా అమ్ముతూ పట్టుబడి గా తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో ఒక లక్ష కూచికత్తుపై బైండోవర్ ఐ తిరిగి మరల గుడుంబా అమ్మి బైండోవర్ పుల్లంగించినందుకు నోటీసులు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు అలాగే అదే గ్రామానికి చెందిన పల్లపు ఓదేలు గుడుంబా అమ్ముతూ పట్టుబడడంతో తాసిల్దార్ ముందు హాజరుపరచగా ఒక లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ అయినట్లు తెలిపారు. ఈసందర్భంగా సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ మాట్లాడుతూ ఇకముందు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన అమ్మిన ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందివ్వాలని గుడుంబా విక్రయదారులు తయారుదారుల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి సిబ్బంది రమణ, బీర్బల్, అరవింద్, దేవేంద్ర, లు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ శివ కుటుంబానికి ఆర్థిక చేయూత

పెద్దపల్లి / సుల్తానాబాద్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)



పెద్దపల్లి మండలం ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అడెపు శివ (22) గత పన్నెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ లో మరణించగా, బుధవారం మండలంలోని ధర్మాబాద్ గ్రామంలో వారి కుటుంబం సభ్యులకు జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ల సహకారంతో 43,500/-రూ. ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పెద్దపల్లి లక్ష్మన్, రంగు మోహన్, చింతల శ్రావణ్, కీర్తి అనిల్, సదయ్య, చందులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు భోజనం బంద్ పేడితే స్పందించరా..

### ఎనిమిది నెలలుగా నిర్వాహకులకు బిల్లులు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్..

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ..

ముత్తారం డిసెంబర్, 18 (ప్రజా జ్యోతి)

మండలంలోని దర్యాపుర్ మోడల్ స్కూల్ లో వారం రోజులుగా విద్యార్థులకు బోజనం పెట్టడం లేదని తెలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మోడల్ స్కూల్ ని సందర్శించారు. బుధవారం ముత్తారం మండలం దర్యాపూర్ లోని మోడల్ స్కూల్ ను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో అనేక చోట్ల బోజనం పెట్టినా నాణ్యత లేకుండా పోయిందని, దర్యాపూర్ మోడల్ స్కూల్లో ఏకంగా వారం రోజులుగా విద్యార్థులకు బోజనం పెట్టడం లేదని అన్నారు. ఎనిమిది నెలలుగా బోజనం పెట్టే మహిళాల నిర్వాహకులకు బిల్లులు రావడం లేదని, ఈ క్రమంలో నిర్వాహకులు ఏమీ చేయలేక వారం రోజులుగా బోజనం పెట్టడం లేదన్నారు. విద్యార్థులకు బోజనం కూడా పెట్టలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మోడల్ స్కూల్ లో బోజనాలు బంద్ పెట్టిన విషయం తెలిసినా కనీసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మోడల్ స్కూల్ లో 95 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేద బిడ్డలే చదువు కుంటారని, అలాంటి వాళ్ల గురించి కనీసం ఆలోచన చేయలనీ ఆయన అన్నారు. తాము పదేపదే చెబుతున్నా ప్రభుత్వానికి కనువిప్పు కలుగడం లేదన్నారు. పేద పిల్లల బంగారు భవిష్యత్తు గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటి వరకు మోడల్ స్కూల్ విషయంలో జిల్లా అధికారులు, మంత్రి స్పందించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్షాలపై దాడులకు దిగడం, కేసులు పెట్టించడం ఆపి పరిపాలనపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపై దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ ఎస్ పార్టీ కేవలం ఎన్నికలకే పరిమితం కాదని, ప్రజా సమస్యలు ఎక్కడున్నా స్పందిస్తామని, ఎన్ని కేసులు పెట్టినా ముందుకు అడుగులు వేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజి పి ఎస్ సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, శ్రీనివాస్, తిత్తుల శ్రీనివాస్ నాంసాని సమ్మయ్య, వీరేందర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల డిసెంబర్ 18ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పట్టణం అనుబంధ గ్రామం ఎకిన్ పూర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా జాతర ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ్యం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, బన్న రాజేష్, జాగిలం భాస్కర్, ఎర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ, ఎస్సైలను మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



కోరుట్ల డిసెంబర్ 18ప్రజాజ్యోతి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజున కోరుట్ల సీఐ, ఎస్సైలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ, ఎస్సై లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు సీఐ, ఎస్సైలకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ కట్కం చంద్ర శేఖర్, మూసీన్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, కడకుంట్ల గంగాధర్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ఏం.డీ రీజ్వన్ పాషా, చిట్యాల సందీప్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని మైనింగ్ వాహనాల తనిఖీ



జగిత్యాల రూరల్ డిసెంబర్ 18ప్రజాజ్యోతి:

జగిత్యాల మండలం రూరల్ మోతే బైపాస్ రహదారి గుండా వెళ్లే మైనింగ్ వాహనాలను మంగళవారం మైనింగ్ ఏడి జై సింగ్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ రాయల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రావులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు నిబంధనలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ తరలిస్తున్న వాహనాలకు జరిమానా విధించారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ..



మల్లాపూర్ డిసెంబర్ 18,ప్రజాజ్యోతి:

మండలంలోని కొత్తదామ్ రాజ్ పల్లి గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం గురు స్వామి సౌడల వినోద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గ్రామస్తుల సహకారంతో సామూహికంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు, కన్నెస్వాములు, స్వామివారికి ఎంతో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామం అంత మారుమోగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామ స్మరణ భక్తి గీతాలు, భక్తి భజనలు ఆలపించారు. చందుర్తి కళా బృందం, విద్యార్థినుల నృత్యాలతో పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కాటిపల్లి ఆదిరెడ్డి, రుత్త నారాయణ, బట్టు రవి, సింగిరెడ్డి రామిరెడ్డి, బద్దం సుధాకర్, బద్దం గంగారెడ్డి, మామిడి రాజా శేఖర్, బద్దం శ్రీనివాస్, బెజ్జారపు సంతోష్, కన్నె స్వాములు కాటిపెల్లి వినోద్, గడ్డం నవీన్, క్యాతం రమేష్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# పీహెచ్డీ పూర్తి చేసిన అధ్యాపకులను ఘనంగా సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం



జగిత్యాల టౌన్ డిసెంబర్ 18ప్రజాజ్యోతి:

జగిత్యాల పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్ మరియు గణిత శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ టి స్వరూప రాణి ఇటీవల పీహెచ్డీ ని పూర్తిచేసిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజయ్య వృక్ష శాస్త్ర విభాగాధిపతి పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరుకోవల శ్రీనివాస్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేళ్ళ సంజీవ్, మధు రాజేష్, ఎలిజబెత్ రాణి డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కే కిరణ్ మై, డాక్టర్ బి ప్రకాష్, డాక్టర్ బోర్ల వెంకటేశ్వర్లు, రవీందర్రావు, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మామిడిపల్లి సత్య ప్రకాష్, డాక్టర్ సునీత, ఏ స్వరూపారాణి, లత, మృదుల, గోపి, సమత, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి భీమా చెల్లింపు



జగిత్యాల టౌన్, డిసెంబర్ 18ప్రజాజ్యోతి

ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారుడు సారంగాపూర్ మండలం పెంబట్ల– కోనాపూర్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ఇటీవల జ్వరంతో మరణించడంతో ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బ్యాంకు చెక్ ను కంపెనీ ఎస్బిఐ లైఫ్ డివిజన్ మేనేజర్ – మూల అనిల్ , టెరిటరీ మేనేజర్ – భారతం రాజేష్ కుమార్ లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్బిఐలైఫ్ – ఇన్సూరెన్స్ కంపెనీలో రాజు కుమార్ రెండు సంవత్సరాల కిందట స్మార్ట్ స్కాలర్ ప్లాన్ లో ఆరు నెలలు ఒక్కసారి రూ. 25000 వేల చొప్పున చెల్లించి పాలసీ తీసుకున్నారని తెలిపారు. ఆయనకు జ్వరం రావడంతో మరణించారని, ఆయన భార్య కు 5 లక్షల భీమా చెక్ ను అందజేశామని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి చెల్లించాల్సిన ప్రీమియం ను ఎస్బిఐ లైఫ్ కంపెనీ కడుతుందని, మెచ్యూరిటీ యధావిధిగా మళ్లీ కంపెనీ రూ. 15 లక్షల వరకు చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక సలహాదారులు సల్ల లక్ష్మణ్ దరూర్, బిల్లా స్వామి భీమరం తదితరులు పాల్గొన్నారు.

# దాడిలో యువకుడి మృతి



కొడిమ్యాల, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి):

మండలం పూడూర్ గ్రామంలో యువకుడి హత్య కలకలం రేపింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన పెద్ది రాజశేఖర్(33) మద్యానికి బానిసై నిత్యం కుటుంబ సభ్యులను వేదించేవాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన అతడు తల్లిదండ్రులను, భార్యపిల్లలను చంపుతానని బెదిరించడంతో తల్లి, భార్య అతనిపై దాడి చేసి కొట్టారు. బావమరిది కడారి మహేందర్ సహాయంతో బాత్రూంలో వేసి గడియపెట్టారు. మరుసటిరోజు ఉదయం చూడగా గాయాల కారణంగా రాజశేఖర్ మృతిచెందాడు. మృతుని తండ్రి పెద్ది మల్లయ్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్టీఆర్ ఘాట్ జోలికి వస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రాజకీయ సమాధి తప్పదు

– తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మోత్కురి రాజేంధర్ గౌడ్



మల్లాపూర్ డిసెంబర్ 18,ప్రజాజ్యోతి:

అసెంబ్లీలో చిట్ చాట్ లో భాగంగా ఎన్టీఆర్ ఘాట్ కూల్చి కొత్త అసెంబ్లీ కట్టాలి అని అనటం ఆయన దురాహంకారం అని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మోత్కురి రాజేంధర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మోత్కూరి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి లా పూటకో పార్టీ మార్చిన చరిత్ర వేరే ఎవరికి లేదు అని అన్నారు. ఎన్టీఆర్ అంటే పేరు కాదు ఒక చరిత్ర అని అది తెలుసుకోవాలని మొన్నటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ కూడా ఒక కారణం అని గుర్తుంచుకొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడాలి అని హితవు పలికారు. మరోసారి ఎన్టీఆర్ ఘాట్ టీడీపీ పార్టీ విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎవరికైన రాజకీయ భూస్థాపితం తప్పదు అని హెచ్చరించారు. ఎన్టీఆర్ అంటే ఒక ప్రాంత నాయకుడు కాదు ఎన్టీఆర్ గురుంచి తెలుసుకొని నోరు ఉంది కదా అని ఏది దొరికితే అది మాట్లాడితే రోడ్డు మీద తిరుగుతే అడ్డుకుంటాం అని హెచ్చరించారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి బియ్యం పంపిణీ



**చిగురుమామిడి డిసెంబర్ 18(ప్రజాజ్యోతి )**

చిగురుమామిడి మండల పరిధిలోని నవాబుపేట గ్రామానికి చెందిన సుద్దాల రాజమణి 50 సంవత్సరాల వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి మృతి చెందగా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాసరెడ్డి మృతురాలి కుటుంబానికి బుధవారం బియ్యం పంపిణీ చేశారు అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి కాసేపు మాట్లాడి దుఃఖంతో ఉన్న వారిని ఓదార్చారు. ఈ పరామర్శలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, మండల ఉపాధ్యక్షులు నరేందర్ సింగ్, గొట్టె రఘుబాబు, ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, దిలీప్ సింగ్, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, దండి రజిత్, దోనుకు సతీష్ సుంకే మహేందర్, గొట్టి రామకృష్ణ, సుద్దాల రవి, గొట్టె సంపత్ తదితరులు పాల్గొన్నారు

## దేశ ప్రగతిలో బిజెపి పాత్ర కీలకం

**గ్రామాలలో బిజెపి బలోపేతం చేద్దాం...**

**కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**చిగురుమామిడి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి )**

చిగురుమామిడి మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో బుధవారం భాజపా మండల ఎన్నికల అధికారి జనగామ వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో 147,148,150,151 బూత్ లకు ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకెళ్ళడానికి బిజెపి కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలబడాలని చెప్పారు. నరేంద్ర మోడీ దేశం అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని రంగంపాల్ రెడ్డి అన్నారు. గ్రామాలలో బిజెపిని బలోపేతం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండగా నిలిచి ప్రతి ఒక్కరూ గ్రామాలలో బిజెపి సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. తద్వారా బూత్ కమిటీలలో సరైన నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, బిజెపి నాయకులు గునుకుల మధుసూదన్ రెడ్డి, భీమర లక్ష్మణ్, రఘు, కొంకటి లక్ష్మణ్, కూన ముత్తయ్య, పోచయ్య, సంపత్, మోహన్, శ్రీనివాస్, అజయ్, వంశీ, చారి, రాజిరెడ్డి, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి**

జగిత్యాల నియోజకవర్గానికి టూరిజం ప్రాజెక్ట్ మంజూరు చేయాలని, జగిత్యాల అర్బన్ మండలం అంబారీ పెట్ లో నగర్ వన్ ప్రాజెక్ట్ మరియు బీర్ పూర్ మండల రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసే విధంగా నిదులు మంజూరు చేయాలని కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. సానుకూలంగా స్పందించిన మంత్రి టూరిజం ప్రాజెక్ట్ ,నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

## బ్రహ్మ కుమారీస్ కోరుట్ల సేవాకేంద్రం రజతోత్సవాలు ప్రారంభం

**రాజయోగిని బ్రహ్మకుమారీ కుల్దీప్ దీదీజికి ఘనస్వాగతం**



**కోరుట్ల డిసెంబర్ 18 ప్రజాజ్యోతి ప్రతినిధి**

ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం, కోరుట్ల శాఖ రజతోత్సవాల సందర్భంగా సంస్థ హైదరాబాద్ సబ్ జోన్ ఇన్ చార్జ్ రాజయోగిని బ్రహ్మకుమారీ కుల్దీప్ దీదీజీ కోరుట్ల నగరానికి విచ్చేయగా నగరంలోని నంది చౌక్ వద్ద మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ దంపతులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వారితో పాటు బ్రహ్మ కుమారీస్ కోరుట్ల శాఖ ఇన్ చార్జ్ బి.కే రాజేశ్వరి, కరీంనగర్ బ్రహ్మ కుమారీస్ ఇన్ చార్జ్ రాజయోగిని బ్రహ్మ కుమారీ విజయ అక్కయ్య, సంస్థ సేవాధారులు, సభ్యులు పుష్ప గుచ్చాలను సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం స్వాగత గానాలు, సందేశాత్మక గీతాల శకటం, శివ ధ్వజాలతో అలంకరించిన మోటర్ సైకిళ్ళ స్వాగత ర్యాలీతో దీదీజీని సంస్థ సభ్యులు కల్లూర్ లోని శివ సాయి ప్రెస్టీజ్ పార్క్ లో నిర్మించిన విశ్వ కల్యాణి భవనమునకు తీసుకెళ్లారు. పార్క్ గేట్ నుండి సేవా కేంద్రం వరకు కలశాలు, బతుకమ్మ ఆటలతో,పంచ తత్వాల వేషధారణతో సంస్థ సభ్యులు శోభయాత్రతో స్వాగతం పలికారు.

## ఘనంగా గోదా దేవి ప్రాణ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు


**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**పూజలు ,హోమం**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి**

ధనుర్మాసంను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని పూరనిపేటలో గల ఓం శ్రీ శివ పంచయత్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు ఆరుట్ల పూర్ణచంద్రచార్యులు చే నూతన గోదాదేవి , దక్షిణ వృత శంక చక్రాన్ని తీసుకువచ్చి పూజ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు దీనితో పాటుగా ధనుర్మాసం ఉస్తావాలు కూడా ప్రారంభించారు తదుపరి హోమం నిర్వహించారు పిదప తీర్థప్రసాదాలు ఇచ్చారు పూజధి కార్యక్రమంల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమలు అన్ని ఆలయ సేవకుల ఆధ్వర్యంలో నిర్వహించారు



## సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతికి అభిషేకం హారతి మంత్రపుష్పం



**ధర్మపురి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:**

సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో గల గణపతికి అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించబడినది. ఈకార్యక్రమములో దేవస్థానం అర్చకులు బొజ్జ రాజగోపాల్ , విశ్వనాథ శర్మ , సాయికుమార్ మరియు అదిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కళాబృందంచే షీ టీం సైబర్ క్రైమ్-ట్రాఫిక్ అవేర్నెస్ అవగాహన

**ధర్మపురి డిసెంబర్ 18 ప్రజా జ్యోతి:**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి మండల ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని జూనియర్ కళాశాలలో జగిత్యాల జిల్లా పోలీస్ కళాబృందంచే షీ టీం సైబర్ క్రైమ్ అండ్ ట్రాఫిక్ అవేర్నెస్ అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా పోలీస్ కళా బృందం కళాకారుల చేత అనేక అవగాహన గీతాలను పాడుతూ విద్యార్థులను చైతన్యం చేశారు. ఈకార్యక్రమంలో ధర్మపురి ఎస్సై శ్రీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నేటి యువకులే రేపటి బావి భారతులుగా ఎదగాలని సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్యపరిచినారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మోచి కులానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**మెట్ పల్లి, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:**



మోచి కులానికి చెందిన వర్గీకరణను యథాతతంగా ఉంచాలని కోరుతూ మెట్ పల్లి పట్టణానికి చెందిన మోచి సంఘం నాయకులు బుధవారం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ శమీమ్ అక్తర్ కి ఒక వినతిపత్రం అందించారు. బుధవారం వారు కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం లో కలిసి ఎస్సీ కుల గణన ఎ బి సి డి వర్గీకరణలో భాగంగా ఎస్సి –బి కేటగిరీలోనే ఉంచాలని, విద్యా ఉద్యోగ అవకాశాల్లో మోచి కులానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్బంగా కోరారు. వారు సానుకూలంగా స్పందించారాని, మోచి కులస్తుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్ని ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో మెట్ పల్లి మోచి సంఘ అధ్యక్షులు చింతకింది భూమయ్య, బైరీ రాజేశ్వర్, బొర్రోళ్ళ సాయి చందు, కొండ్లేపు శ్యామ్ ప్రసాద్, ఓటరీకరి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## కేక్ కట్ చేస్తూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)**

డిసెంబర్ 25 క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. అదనపు కమీషనర్ సువార్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేయర్ తన చేతులమీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు తిని పించుకుంటూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ క్రైస్తవలకు మేరి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. నగర వ్యాప్తంగా క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బోనాల శ్రీకాంత్, బుచ్చిరెడ్డి, గందె మాధవి మహేష్, సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఎదుల్ల రాజశేఖర్, ఐలేంధర్ యాదవ్, డిసీ స్వరూప రాణీ, పలు సెక్షన్ల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటిచెట్టు పై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**ఇల్లందకుంట, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి:**

ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ రవి తాడిచెట్టు పైనుంచి జారి పడడంతో తీవ్ర గాయాలైనట్లు తోటి గీత కార్మికులు తెలిపారు. బాధితుడి కుటుంబసభ్యులు, తోటి గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం...వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం గీత కార్మికుడు రవి తాడిచెట్టు ఎక్కుతున్న సమయంలో మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. తీవ్ర గాయాలైన రవిని హుటాహుటిన జమ్మికుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయం తెలిసిన వెంటనే సర్వాయి పాపన్న జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ హాస్పిటల్ కి వెళ్లి రవిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వందల సంఖ్యలో గీత కార్మికులు తాటిచెట్ల పై నుండి జారిపడి గాయాల బారిన పడడమే కాకుండా పలువురు మృత్యువాత పడినట్లు తెలిపారు. తాటిచెట్లు ఎక్కుతూ ప్రమాదాల బారిన పడిన గీత కార్మికులకు రూ.7 వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం ఎవరి కూడా రావడం లేదన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితుడు బొమ్మ రవికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరారు.



# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

## – టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్



**హుజురాబాద్, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:**

సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఎస్సి వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఏక సభ్య కమిషన్ చైర్మన్, మాజీ జడ్జి షమీమ్ అక్తర్ ను కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వర్గీకరణ పై ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో 59 షెడ్యూల్ కులాలు ఉన్నాయని వారి సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందేనని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం వల్ల మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మాలలు తక్కువ సంఖ్యలో ఉండడం వల్ల రిజర్వేషన్ ఫలాలు వారికి మాత్రమే వర్తిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుండి తొలగించాలని భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పులరత్నం, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, దళిత నాయకులు మొలుగురు కొమురయ్య, ద్రావిడ మహాసభ కన్వీనర్ రామ్ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి రాజయ్య, రొంటాల కుమారస్వామి, శనిగరం భాస్కర్, ఇమ్మడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల భూముల అంశంలో పుట్ట మధు ఆరోపణలు అర్ధరహితం

## – మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్

**రామగిరి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

పలిమెల పట్ట భూముల అంశంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపణలు అర్ధరహితమనీ మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వీడియో నీ పోస్ట్ చేశారు. నియోజకవర్గంలో ఈ ప్రాంత ప్రజల కొరకు మంత్రిగా శ్రీధర్ బాబు ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను అమలుపరుస్తున్న నేపథ్యంలో, ప్రజల్లో మంత్రి శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబులపై పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పలిమెల పట్టా భూముల వ్యవహారంలో పుట్ట మధు విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు అర్ధరహితమని, ఎండీ.కమ్రుద్దీన్ పేరుతో పట్టా భూమలను 2008వ సంవత్సరంలో చల్లా నారాయణరెడ్డి మధ్యవర్తిగా వుండి సుమారు 205 ఎకరాల భూమినీ కొనుగోలు చేపించగా, పుట్ట మధుకర్ కేవలం ఇద్దరు నాయకుల పేర్లు మాత్రమే పలకడంలో అర్థం ఏంటినీ ప్రశ్నించారు. మంథని ముత్తారం మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పేరు మీద 25 ఏకరాలు, ముత్తారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి సొంత అన్న కూతురు అయిన పున్నం అనిత మధుకర్ రెడ్డి లపై, అలాగే బేగంపేట్ ఎక్స్ రోడ్ కీ చెందిన ఎం.రవీందర్ లపై ఉన్న వివరాలను, ఆ భూ వ్యవహారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కీ చెందిన నాయకులు పేర్లను ఎందుకు దాచి పెట్టిరాన్నారు. "దొంగేదొంగ అన్నట్టుగా..., పాత్రధారివి, సూత్రధారివి నువ్వే" అని ఘాటైనా వాఖ్యలు చేశారు. పది ఏళ్ళు బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్న సమయంలో ఆ ప్రాంత రైతులకు న్యాయం చేయకుండా ఉండి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, నాయకులు కోరుకొప్పుల తులసి రామ్ గౌడ్, దాసరి శివకుమార్, వీరవేణ శ్రీనివాస్, అసంఘటిత కార్మిక నాయకుడు ఉడుత శంకర్, సిద్ధం రామనారాయణ. పెరమల్ల ప్రసాద్, తాటి సతీష్, మల్లూరి మల్లారెడ్డిలు ఉన్నారు.



# 50 కేజీల బియ్యాన్ని అందజేసిన మాజీ ఎంపీటీసీ దీకొండ భూమేష్



**సుల్తానాబాద్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

నిరుపేద కుటుంబానికి చెందిన పున్నం రవీందర్ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎంపిటిసి సభ్యులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు దీకొండ భూమేష్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.

# మాలలను బీసీ లో చేర్చాలి

## – టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్



**హుజురాబాద్, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:**

రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన మాల కులస్తులను బీసీలో చేర్చాలని టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ కోరారు. కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ చైర్మన్, మాజీ జడ్జి షమీమ్ అత్తర్ కు మాలలను బీసీ లో చేర్చాలని నివేదికను అందజేశారు. యన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 59 షెడ్యూల్ కులాలకు వారి సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం విధితమే అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుంచి తొలగించాలని రాజ్యాంగంలో రాసారని అన్నారు. రాష్ట్రంలో బీసీల సంఖ్య తక్కువగా ఉండడంతో అని రంగాల్లో రిజర్వేషన్లు పొంది ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందారని అన్నారు. మాదిగలను అనిచివేస్తూ మాదిగల హక్కులను దోచేందుకు ఎన్నో కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాల కులస్తులు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి కమిషన్కు అడ్డుపడుతూ, సుప్రీంకోర్టు నిర్ణయానికి కూడా వ్యతిరేకిస్తూ వర్గీకరణను అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరే రమేష్, ఉనికి వసంత్, ఎర్ర ఆదిత్య, అనిల్, జీడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అభిషేక మహోత్సవం

**సుల్తానాబాద్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం స్వామివారి మూల విరాట్టుకు ఆలయ అభ్భిద్ధి కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా స్వామివారికి అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు సద్దనపు రవీందర్ ఆచార్యుల సారథ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, అష్టోత్తర శతనామావళి, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీప నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం గావించి అనంతరం భక్తులకు ఆశీర్వాదం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వైభవంగా సంకట హర చతుర్థి పూజలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని లక్ష్మి గణేష్ ఆలయం మరియు థరూర్ క్యాంప్ లో గల శక్తి గణపతి ఆలయంలో ఘనంగా సంకట హర చతుర్థి పూజలు చేశారు ఉదయం స్వామి వారికి అభిషేకం చేసి తరువాత సంకట హర పూజలు నిర్వహించారు తరువాత వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ,ఆశీర్వచనం లు ఇచ్చారు తదుపరి సాయంత్రం పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం ని అందచేశారు.

## పల్లె ప్రకృతి వనాన్ని వైకుంఠధామని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్



**ప్రజా జ్యోతి : జగిత్యాల్, డిసెంబర్ 18**

బుధవారం రోజున మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని మరియు వైకుంఠధామం మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పకృతి వనంలో పిచ్చీ మొక్కలను తొలగించాలని వివిధ పండ్ల మొక్కలను మరియు పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠధామం లో తిరుగుతూ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు శుభ్రపరచాలని ఎంపీడీవో మరియు ఎంపీ ఓ కు ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో, శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు




**సుల్తానాబాద్, డిసెంబర్ 18 ( ప్రజాజ్యోతి ):**


వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సిఐ సుబ్బా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రహదారిపై వాహనాల విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో పాటు నిబంధనలు పాటించాలని నిబంధనలను అధిగమిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించిన విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టానికి ఎవరు అతీతలు కారని అన్నారు. యువత సన్మార్గంలో ప్రయాణించాలని గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రవణ్ కుమార్ పోలీసు సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.

# నిత్యం గోవులను ఆహారాన్ని అందచేస్తున్న సంపత్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 18, ప్రజాజ్యోతి**







జగిత్యాల పట్టణానికి చెందిన ఊటూరు సంపత్ నిత్యం అవులకు ఆహారాన్ని అందచేస్తూ తన ఉదార్థను చెట్టుకుంటున్నాడు సంపత్ మాట్లాడుతూ తల్లి లాంటీ మూగా జీవాలకు ఆహారాన్ని అందించడం నా పూర్వ జన్మ సుకృతం అని చెప్పుకొచ్చారు ప్రతి రోజు వాటికి అవసరం అయ్యే కూరగాయలు ,తవుడు,నీరు అందిస్తు తన ఉదారతను చాటుకుంటున్నాడు నిత్యం ఎన్ని ఆవులు వచ్చిన కానీ వాటికి ఆహారాన్ని అందిస్తాను అని మా ప్రతినిదికి తెలియ చేశారు టవర్ సర్కిల్ దగ్గర గంజి రోడ్డు వెళ్లే దారిలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ తన యొక్క షాపు ముందు ప్రతి రోజు నిత్యము హిందువులు తల్లిలా పూజించే గోమాత ముక్కోటి దేవతలుగా పూజించేటువంటి గోమాతను తాను స్వయంగా వాటికి ఆహారాలు కూరగాయలు క్యారెట్ దోసకాయలు కూడిది అంటే పిండి తోని వాటర్ కలిపి వాటితో సాయంతో పాటు దాహం తీర్చడానికి కూడా వాటర్ కూడా సదుపాయం ఏర్పాటు చేసి స్వయంగా ఆయన హస్తాలతో అందిస్తూ ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా ఈ కార్యక్రమం చేయడం జగిత్యాల ప్రతి ఒక్కరు చూసి అభినందిస్తున్నారు ఒక మంచి కార్యక్రమము వారికి రావడం గర్వకారణం ఈ ఆలోచన ప్రతి ఒక్కరికి పలు గ్రామాల్లో రావాలి అని గోవుల సంపత్తి ఇంకా పెరిగి పాడి పంటలు సంవృద్దిగా కలిగి దేశం సుభిక్షంగా వుండాలని తెలియ చేసాడు ఇలాంటి కార్యక్రమము ఊటూరు సంపత్ గారు చేయడం పట్ల జగిత్యాల పట్టణానికి మంచి పేరు వచ్చిందని పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి సేవ చేసుకోవడం మంచి ఆలోచన రావడానికి ప్రతి ఒక్కరికి ఒక స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తిగా సంపత్ కుమార్ అని ప్రజలందరూ హర్షవ్యక్తం చేస్తున్నారు. గోవు సకలదేవతా స్వరూపం . భూమిపై మానవుల తల్లి. సకలదోషాలను పరిహరించి శుభాలను ప్రాప్తింపచేస్తుంది గోసేవ. గోపూజ. ఈమధ్యకాలంలో కాస్త గోవులపట్ల శ్రద్ధాశక్తులు పెరుగుతున్నాయి ఆస్తికలోకంలో. ఏగుడిలో చూసినా గోపూజలు నిర్వహించబడుతున్నాయి. కొన్నిచోట్ల సామూహికంగా ఒక ఉత్సవంలా జరుపుతున్నారు. మంచిదే. కానీ ఒక్కరోజు గుడికి వచ్చి అక్కడ అట్టహాసంగా వివిధ పూజాద్రవ్యాలతో పూజచేసేవారు మాత్రం నాలుగు అరటిపండ్లన్నా పట్టుకురారు. పాపం ఆ గోవులు మనం పసుపుకుంకుమలతో అలంకారాలు చేస్తుంటే ఏవైనా తినటానికి పెట్టమని ఎగబడుతుంటాయి . వాటిని అదిలించైనా మన పద్ధతి ప్రకారం పూజ జరుపుతాము గాని వాటి ఆకలి తీర్చటానికి ప్రాధాన్యత ఇవ్వము. మీరు గోపూజకు సిద్దమయితే పూజాద్రవ్యాలు వారకార్ధం తీసుకెళ్లండి. పచ్చిగడ్డి, మార్కెట్లో దెబ్బతిన్న కాయలు చౌకగా ఇస్తారు అవి ఎక్కువగా కొని తీసుకువెళ్ళండి. ఆగోవులకు కడుపునిండా పెట్టండి. మీరు కడుపునింపిన ప్రతి సారీ తృప్తిగా దీవిస్తుంది గోమాత, అది మీకుటుంబానికి మీపిల్లల భవిష్యత్తుకు శ్రీరామ రక్ష

## ఆది శ్రీనివాస్ పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఖబర్దార్...

**బిఆర్ఎస్ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకున్నట్టున్నారు..**

**ఏడాదిలో చేసిన అభివృద్ధి కనిపించడం లేదా...?**

**కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా...**



**కోనరావుపేట డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ షాషా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై అసత్యపు ఆరోపణలు చేస్తే రాబోవు రోజుల్లో ప్రజలే బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోని చేసి చూపెట్టిందని అన్నారు. బహుశా బిఆర్ఎస్ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకున్నారేమోనని వాటిని విడిచి జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి స్థాయిని మరిచి నిజా నిజాలు తెలుసుకోకుండానే ఆది శ్రీనివాస్ ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకుడు అని వ్యాఖ్యలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు. శని, ఆదివారం రోజుల్లో నియోజకవర్గానికి వచ్చే నాయకుడు ఆది శ్రీనివాస్ కాదని అనునిత్యం ప్రజలతో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల కోసం పరితపించే నాయకుడు అది శ్రీనివాస్ అని తెలిపారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పై ప్రతిపక్ష పార్టీగా సలహాలు సూచనలు అందజేస్తే స్వీకరిస్తామని, ఇకనుండి అయిన అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు వెంగళ వెంకన్న,అజీమ్ పాషా, మాందాల లింబయ్య,ఫ్యాక్స్ డైరెక్టర్ కరేడ్ల రమేష్ రెడ్డి,నాయకులు దేవరకొండ నరసింహ చారి,పెంతల శ్రీనివాస్,బోర్ర రవీందర్,బోయినీ దేవరాజు, బందేల సదానందం, మంగలిపల్లి శంకర్,వంగపల్లి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## లారీ స్కూటీ ఢీ

## ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు

**సుల్తానాబాద్, డిసెంబర్ 18 ( ప్రజాజ్యోతి ):**

మండలంలోని దుబ్బపల్లి రాజీవ్ రహదారిపై లారీ బైకు ఢీకొనడంతో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు బాధితుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పెద్దపల్లి లోని ప్రగతి నగర్ కు చెందిన పల్లెపు జాన్ ప్రకాష్( 21 ) సంవత్సరాలు, వారి బాబాయి కొడుకు తోటి క్లాస్ మెంట్ అయినా పల్లెపు కరుణాకర్( 20 ) సంవత్సరాలు కరీంనగర్ లోని శ్రీ చైతన్య కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ఉన్నందున పరీక్షలు వ్రాసేందుకు ఉదయం దాదాపు ఏడు గంటల ప్రాంతంలో పెద్దపల్లి నుండి కరీంనగర్ కు బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యలో సుల్తానాబాద్ లో ఉన్న మరో క్లాస్మేట్ మిత్రుడు కొయ్యడ భాను గౌడ్( 20 ) సంవత్సరాలు ను స్కూటీపై ఎక్కించుకొని ముగ్గురు కరీంనగర్ కు ఉదయం దాదాపు 8 గంటల ప్రాంతంలో వెళుతుండగా మార్గమధ్యలో దుబ్బపల్లి సమీపాన కరీంనగర్ నుండి సుల్తానాబాద్ వైపు వచ్చేందుకు లారీ యూటర్న్ తీసుకోగా స్కూటీ నడుపుతున్న జాన్ ప్రకాష్ లారీని ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి వారి మిత్రులు మరో వాహనంలో వెనకాలే పరీక్షలు రాసేందుకు వెళుతున్న మిత్రులు తోట శ్రీనివాస్, సిరిసేటి మనోజ్, లు ప్రమాదాన్ని గమనించి 108 వాహనానికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనంలో తీవ్ర గాయాలయి రానా ప్రాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మిత్రులను హుటాహుటిన కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పల్లెపు జాన్ ప్రకాష్ ,తల్లి జ్యోతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి ఆర్జీవన్ జిఎం

*గోదావరిఖని, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)*



గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ పరిశీలించారు. బుధవారం స్టేడియంలో జరుగుతున్న పనులను సమీక్షించారు.సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై వివిధ విభాగాల అధికారులతో స్టేడియాని సందర్శించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయలని,స్టేడియంలో వివిధ కళాకృతులను ఏర్పాటు చేయాలని, సభకు హాజరయ్య ప్రజలకు అనుకూలంగా బ్యారికేడ్స్ ఏర్పాటు చేయాలని,సభ వేదికలో ఆకట్టుకునే ప్రత్యేక అలంకరణలు ఏర్పాట్లు చేయాలనీ,ఈ సారి వేడకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని,వివిధ డిపార్ట్‌మెంట్స్ స్టాల్స్,ఎగ్జిబిషన్ స్టాల్స్,సేవా ఉత్పత్తులు,సేవా సభ్యుల తిను బండరాల స్టాల్స్, ఫోటో ఎగ్జిబిషన్ గ్యాలరీ తదితర ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ కార్మిక సంఘాల నాయకులు పార్టీలకతీతంగా రాజకీయ నాయ కులు, ఉ ద్యోగులు, వారి కుటుంబ సభ్యులు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను జయప్రదం చేయాలని జిఎం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జీఎం ఆంజనేయ ప్రసాద్,ఏజంట్ చిలుక శ్రీనివాస్,డి జియం పర్సనల్ కిరణ్ బాబు,ఏరియా ఇంజనీరు డివిరావు,సివిల్ యస్.ఇవర ప్రసాద్,కుమార స్వామీ,జితేందర్ సింగ్,అధికారులు కర్ణ,బంగారు సారంగా పాణి,దినిల్ కుమార్,వీరా రెడ్డి పాల్గొన్నారు.

## ఖని లో ఐఎఫ్టియు ధర్నా

*గోదావరిఖని, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)*




ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు,దివంగత యు.రాములు స్మారక స్థూపాన్ని కూల్చివేయడానికి ఐఎఫ్టియు ఆందోళనకు దిగింది. నిరసన గా బుధవారం గోదావరిఖనిలో ఐఎఫ్టియు నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ 4రోజుల క్రితం రామగుండం మున్సిపల్ అధికారులు మెడికల్ కాలేజ్ రోడ్డు వెడల్పులో భాగంగా తమ నాయకుడు రాములు స్మారక స్తూపాన్ని తొలగించారని,తొలగించిన స్తూపానికి స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులు స్వచ్ఛంద విరాళాలతో స్తూపాన్ని ,20 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా మార్చి 14న కార్మికులు,ప్రజలు తమ నాయకుడికి నివాళులు అర్పిస్తూ వర్ధంతి సభను జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.రాములు స్థూపాన్ని తొలగించడం కార్మికులు,ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని వాపోయారు. స్థూపాన్ని కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం పక్కన గానీ ఆర్ జీవన్ జిఎం కార్యాలయం పక్కన,బస్సు డిపో పక్కన ఎక్కడైనా ఒక చోట స్థలం కేటాయించి స్తూప నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ,ఐ ఎఫ్ టీయూ నాయకులు ఏ.వెంకన్న,ఈ.నరేష్,చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, ఎం.దుర్గయ్య, ఆర్.రాయమల్లు, సమ్మెట తిరుపతి, ఎం కుమార్, అజయ్,వి.మల్లేష్,శ్రీనివాస్,ఎం.కొమరయ్య,జి.వెంకన్న,రాజ కొమురయ్య, ఐ.సాంబయ్య, కుమార్,సమ్మయ్య,సదానందం,సతీష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు,**



*సుల్తానాబాద్, డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):*

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం విధులు బహిష్కరించి సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని,కనీస వేతనం 26,000 ఇస్తామని,తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 12 నెలలు గడిచిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ,అదేవిధంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 3 సంవత్సరాల సబ్బులు,బట్టలు,చెప్పులు,నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని,వాటిని వెంటనే చెల్లించాలని,పిఎఫ్, ఈఎస్ఐ సంస్థలకు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం అందడం లేదని, పిఎఫ్ డబ్బులు లోన్ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయా సంస్థలకు చెల్లించవలసిన డబ్బులు మున్సిపల్ అధికారులు వెంటనే చెల్లించాలని , పెరిగిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 21న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల వాగ్దానాల అమలుకు చర్యలు తీసుకొని మునిసిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు, పోరాటాలకు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య . రాజమల్లు. పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు మల్లేష్, సురేష్, లక్ష్మణ్, రామ్మూర్తి, లక్ష్మి ,శ్రీనివాస్, మధు, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలి

**–బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు**



*హుజూరాబాద్, డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:*

బేడ బుడగ జంగాలకు ప్రత్యేకంగా ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు కోరారు. బుధవారం ఏకసభ్య కమిషన్ చైర్మన్, మాజీ జడ్జి షమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బేడ బుడగ జంగాలకు 30 శాతం కేటాయించాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బేడ బుడగ జంగా కులానికి 100 గజాల స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య, కార్యవర్గ సభ్యులు రేవెల్లి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు చింతల అంజి. కుల పెద్ద మనుషులు నూనె మల్లయ్య, సిరిగిరి రాజయ్య, సిరిగిరి వెంకటేష్, భూతం రవీందర్, రమేష్, భూతం అంజి, తురుపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న పెద్ద పల్లిలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో అమర ణనిరాహార దీక్ష.

**ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని డిమాండ్.**

*సుల్తానాబాద్, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి ):*





ఈనెల 20న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత విద్య భూమి ఇల్లు ఉపాధి వైద్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష కు పూనుకున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్ జిల్లా కార్యదర్శి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్‌కుమార్ సుల్తానాబాద్ మున్సిపల్ ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆషాడం ముఖేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ మైనార్టీలు ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గత కొన్ని నెలలుగా ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత విద్య వైద్యం ఇల్లు భూమి ఉపాధి కల్పించాలని తహసిల్దార్ మొదలుకొని జిల్లా కలెక్టర్ల వరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం స్పందించకపోవడంతో పార్టీ పిలుపు మేరకు మండల జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన ఇప్పటివరకు అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నట్లు వారు స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు కనీస సౌకర్యాలైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో అవేమీ పట్టించుకోకుండా సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు కావలసిన కనీస అవసరాలైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విషారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆషాడం విక్రమ్, క్యాదాసి రమేష్, రాజు, శనిగరం కృష్ణ, ఏ దుల్ల శంకరయ్య, మాతంగి రేవంత్, కుక్క అవినాష్‌తో పాటు ధర్మసమాజ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు